# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శనివారం | 13 | ఏప్రిల్ | 2024    పేజీలు: 5


## నియోజకవర్గంలో ఎంపీ భాజపా ఎన్నికల ప్రచార రథం ప్రారంభం



2

### ధాన్యం కొనుగోలులో తరుగుల పేరిట ఇబ్బందులకు గురి చేస్తే

# కఠిన చర్యలు



### ప్రభుత్వ మద్దతు ధరకు కంటే తక్కువ చెల్లించిన మిల్లర్ల యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్లగొండ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి): రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయు రైస్ మిల్లర్లు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు తప్పక చేయాలి. అలాకాకుండా ప్రభుత్వ మద్దతు ధరకు తక్కువ చెల్లించిన రైతులు పండించిన ధాన్యంలో ఎక్కువ తేమ,తాలు పేరిట తరుగులు విధిస్తూ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందన దీప్తి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ఎగుమతి దిగుమతులు అలసత్వం చేయవద్దు. వేసవి నేపథ్యంలో అవసరమైతే ఎక్కువ మంది అమాలీలను ఏర్పాటు చేసుకోవాలి. మిల్లుల వద్ద దిగుమతి చేసుకోకుండా కాలయాపన చేయరాదని, మిల్లు యజమానులు తూకం తక్కువగా వచ్చిందని మరోసారి తరుగు పేరిట మిల్లుల వద్ద ధాన్యం తరుగు ఇస్తేనే లారీ నుండి దిగుమతి చేసుకుంటామని ఇబ్బందులు పెట్టరాదని హెచ్చరించారు. కొనుగోలు దారులు తూకంలో మోసం గానీ, తేమ, తాలు, పేరిట కింటాల్ కి కొంత తరుగు అని చేస్తే మా యొక్క వాట్స్ అప్ నంబర్ 8712670164 గల నంబర్ కి సమాచారం తెలిపితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా రైతులకు విజ్ఞప్తి ఆరుకాలం శ్రమించి పండించిన పంటను ఎవరైన ప్రభుత్వ గుర్తింపు ఉన్న కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం విక్రయించాలి, కమిషన్ దారులు, ఏజెంట్లు అనే దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.



## కోదాడలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### పలు మండలాలలో పర్యటించిన కలెక్టర్

### ఎన్నికల నేపథ్యంలో అధికారులకు దిశా నిర్దేశం

కోదాడ టౌన్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు శుక్రవారం ఆకస్మికంగా తనకి చేశారు. నియోజకవర్గం లోని మునగాల, రామాపురం, నల్లబండగూడెం, కొమరబండ గ్రామాలలో కలెక్టర్ రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. మునగాల మండలంలోని బాలాజీ రైస్ మిల్లులో సీఎంఆర్ త్వరగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పంపడానికి స్పీడ్ అప్ చేయాలని కలెక్టర్ వారికి తెలిపారు. మునగాలలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తయ్యేలా చూడాలన్నారు. పాఠశాలలో ఉన్న పోలింగ్ బూతులను పరిశీలించారు. పోలింగ్

..మిగతా 2లో

## బహుముఖ ప్రజ్ఞాశాలి దాసి సుదర్శన్‌ని కోల్పోవడం బాధాకరం

### ఆయన కుటుంబానికి అండగా ఉంటాం

### సంస్మరణ సభలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 12, ( ప్రజా జ్యోతి ): దాసి సుదర్శన్ గుర్తింపు తెచ్చుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి పిట్టంపల్లి సుదర్శన్ ను కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు.శుక్రవారం మిర్యాలగూడలోని స్థానిక వాసవి భవన్ లో సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సుదర్శన్ సంస్మరణ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ ఒకే వ్యక్తి జర్నలిస్టుగా,ఉపాధ్యాయుడిగా, చిత్రకారుడుగా,నటుడుగా, రాణించడం,దాసి సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్ గా జాతీయస్థాయి నంది అవార్డు రావడం

..మిగతా 2లో



# నియోజకవర్గంలో ఎంపీ భాజపా ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

అనంతగిరి ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గంలో భాజపా ఎంపీ ఎన్నికల ప్రచార రథం ప్రారంభించినట్లు సీనియర్ నాయకుడు అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ తెలిపారు. శుక్రవారం భాజపా పార్టీ కార్యాలయం వద్ద నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఎన్నికల ప్రచార రథాలను కొబ్బరికాయ కొట్టి జండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరగనున్న ఎన్నికల్లో భాజపా అత్యధిక మెజార్టీతో సీట్లను సాధించడం ఖాయం అన్నారు. ప్రజలకు చేరే లబ్ధి కార్యక్రమాలు అన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే రాష్ట్రంలో కొనసాగుతున్నయని అన్నారు. ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గుర్తించి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు నూనె సులోచన,బండారు కవిత, అమరేందర్ రెడ్డి,అసెంబ్లీ కోకన్వీనర్ బొలిశెట్టి కృష్ణ య్య, వంగవీటి శ్రీనివాసరావు,చిట్టిబాబు,నాగేంద్ర చారి,మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, దున్న సతీష్ రెడ్డి,దేవరశెట్టి సత్యనారాయణ, ఏలేటి వెంకటేశ్వర రెడ్డి,సతీష్,మునగాల శ్రీనివాసు, బండారు శోభారాణి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# బహుముఖ ప్రజ్ఞాశాలి దాసి సుదర్శన్‌ని కోల్పోవడం బాధాకరం

మొదటి పేజీ తరువాయి...




మిర్యాలగూడకు గర్వకారణమని అన్నారు.దాసి సుదర్శన్ ధర్మపత్ని స్వతంత్రకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బిఎల్ఆర్ అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాసి, కొమరం భీమ్ పేమ్, నటుడు భూపాల్ మాట్లాడుతూ దాసి సుదర్శన్ కు ఆ రోజుల్లోనే జాతీయ స్థాయి అవార్డు రావడం మనందరికీ గర్వకారణం అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ సమాజం కోసం పరితపించే వ్యక్తులు కొద్దిమంది మాత్రమే ఉంటారని అటువంటి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో విరాటపర్వం దర్శకులు వేణు ఉడుగుల, మట్టి మనిషి వేనే పల్లి పాండురంగారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు డిటిహెచ్ సోమయ్య,బీసం రామయ్య,జ్వాలా గణేష్, ఉదయ, కిరణ్మయి, బిక్షమయ్య, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి కార్టూనిస్ట్ శంకర్, నర్సిం, వెంకటేష్ చిత్రకారుడు విజయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుడుం నరేందర్ కుటుంబానికి అండగా ఉంటాం

**మాజీ మంత్రి కుందూరి జానారెడ్డి, వారి తనయులు నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి**





పెద్దవూర ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని బసిరెడడ్డి పల్లి గ్రామానికి చెందిన పెద్దవూర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్,తుడుం నరేందర్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి గెలుపు కోసం గిరిజాన చైతన్యాయా త్రలో ప్రారంభం నుండి చివరి వరకు పాదయాత్రలో కీలకపాత్ర పోషించారు,రాబీస్ వ్యాధి తో చనిపోయిన నరేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చిన్న వయసులోనే జానా రెడ్డి, మనసులో నికర్సనా నిస్వార్ధ కాంగ్రెస్ కార్యకర్తగా పేరు సంపాదించుకున్నాడు, బసిరెడ్డిపల్లికి, జానారెడ్డి, వారి కుమారులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి. తమ ప్రగడ సానుభూతి తెలిపి, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, వాళ్ళకి అండగా నిలబడతాం అని హామీ ఇచ్చిన,మాజీ మంత్రి కుందూరి జానా రెడ్డి మరియు ఆయన తనయులు ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి,మరియు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మాజి జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమవత్ శంకర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి, హనుమంత్ రెడ్డి, తెప్పలమడుగు మాజి సర్పంచ్ చమల సువర్ణ -విజయభాస్కర్ రెడ్డి, వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన అదన కలెక్టర్ ప్రియాంక





మోతె ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి ):: మండల పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ప్రియాంక శు క్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం తుమ్మలపల్లి గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని కనీస సౌకర్యాలను పరిశీలించి అనంతరం పాఠశాలలో మూత్రశాలలు వంటగదులు కరెంటు వంటి మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఇప్పటిదాకా ఎన్ని క్వింటాలు కాంటా చేశారు ఇంకా ఎన్ని క్వింటాలు ధాన్యం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అలాగే అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంఘమిత్ర, ఎంపీడీవో హరిసింగ్, ఎంఈవో గోపాల్ రావు,ఏవో అరుణ, ఏపిఎం వెంకయ్య , ఐబి ఏ.ఈ లింగయ్య, సిసి శ్రీను, మహిళ సంఘం అధ్యక్షురాలు సరిత, రజియా, తదితరులు రైతులు ఉన్నారు.



# కోదాడలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మొదటి పేజీ తరువాయి...

బూతులకు ర్యాంపు సౌకర్యం, కరెంట్, బాత్రూములను, వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కోదాడ మండలంలోని నల్ల బండి గూడెం ధాన్యం కొనుగోలు సెంటర్ ను పరిశీలించి రైతులకు చేసిన ఏర్పాట్ల ను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సిబ్బంది వివరాలను ఆర్డిఓ సూర్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. రామాపురం ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ తనిఖీ చేశారు.చెక్ పోస్ట్ నందు సంబంధిత అధికారులు హాజరును పరిశీలించార., 24 గంటలు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం వాటరింగ్ డే సందర్భంగా మొక్కలకు నీరు పోసే కార్యక్రమంలో బాగంగా కలెక్టర్ కొమరబండ జంక్షన్ వద్ద



# గరిడేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

గరిడేపల్లి ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): గరిడేపల్లి మండల కేంద్రంలోని 33/11 కె.వి గరిడేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రావిరాల నగేష్ గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం గరిడేపల్లి ఫీడర్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం జరిగుతుందని, కాబట్టి ఉదయం 7:00 గంటల నుండి 10: 00గంటల వరకు గరిడేపల్లి ఫీడర్ యొక్క విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వినియోగదారులందరిని కోరారు.

# ప్రజా సేవకుడు సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలి

## ఎన్నికల ప్రచారంలో దూపటి వెంకటేష్



ఆలేరు,మార్చి 12, (ప్రజాజ్యోతి): పేద ప్రజల పెన్నిధి, ప్రజల మనిషి, నిరంతర ప్రజా సేవకుడు, ప్రజా ఉద్యమాల రథసారథి భువనగిరి పార్లమెంటు స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ని గెలిపించాలని విజ్ఞప్తి యేసు ఆ పార్టీ మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు మండలం గోల్కొండ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశాడని సాగు, త్రాగు నీటి అవసరాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, రైతులకు, వ్యవసాయ కూలీల పండగ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ఉద్యమాలకు నాయకత్వం వహించి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు రాజకీయ జీవితంలో అనేక సవాలను ఎదుర్కొని నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన జహంగీర్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్ గుర్తు సిపిఎం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సంగీరాజు, బోడ హనుమంతు, చిట్యాల సుధాకర్, ఎల్లయ్య, వెంకటేష్, లక్ష్మి, శంకరమ్మ, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

# నేడు యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం



ఆలేరు,ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి): రానున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నేడు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ వేదిక లో ఆలేరు నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్రోజు వెంకటేశ్వరరాజు ప్రకటనలో పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశం కి రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, గ్రామ, పట్టణ శాఖ అధ్యక్షులు, బూతు నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, విభాగాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని, సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చిర్రగూడూరు గ్రామస్తులు

అడ్డగూడూరు ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలం చిర్రగూడూర్ గ్రామానికి చెందిన ఉప్పుల మహేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినాడు మృతిని స్వగ్రామం చిర్ర గూడూర్ గ్రామానికి తీసుకువచ్చిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడు ఉప్పుల మహేష్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చిత్తలూరి యాదగిరి మాజీ వార్డు మెంబర్ మందుల సోమయ్య మాజీ వార్డ్ నెంబర్ పర్రపాటి వెంకటేష్, శీల కుమార్, అడ్డగూడూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడియం సంజీవ, కొడారి ఉపేందర్, చిత్తలూరి రాము, కొ డారి మల్లయ్య, పర్రె పాటి లింగయ్య, చిత్తలూరి లింగయ్య, పర్రె పాటి సోమయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన శివారెడ్డి

నాంపల్లి,ఏప్రిల్,12(ప్రజాజ్యోతి):పట్టణ కేంద్రానికి చెందిన పూల రమణమ్మ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యం కారణంతో మృతి చెందారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కామనబోయిన సుగుణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. మృతుల సమాచారం తన అనుచరుల ద్వారా తెలుసుకున్న గజ్జల శివారెడ్డి మృతుల కుటుంబాలకు తన సహచరుల ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి పట్టణ గ్రామ శాఖ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య,మాజీ వార్డు సభ్యులు దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, కామనబోయిన శ్వేతా యాదగిరి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిరుదొజు సుదర్శన చారి, కామనబోయిన యాదయ్య, నాంపల్లి బాలయ్య, పూల రామచంద్రన్, వెంకటయ్య పూల శంకర్, యాదగిరి, ఆనంద్, కామిశెట్టియాదయ్య, రాజు, కోరే శివ, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిఐటియు నాయకుల ప్రచారం



కరపత్రాలతో ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

ఆలేరు, మార్చి 12, (ప్రజాజ్యోతి): అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసిన ఎండి జహంగీర్ గెలిపించాలని సిఐటియు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామ సమీపంలోని గౌతమి ఎక్సప్లోజివ్ కార్మిక సంఘం అనుబంధ సంఘ కార్మికులకు వారు విజ్ఞప్తి చేస్తూ జహంగీర్ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్మికుల ఆశాజ్యోతి ఎండీ జహంగీర్ సిపిఎం పార్టీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్నాడని ఆయన గెలుపుకు మద్దతుగా ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వందల సంవత్సరాల క్రితం ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక హక్కులను తుంగలో తొక్కుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. కార్మికుల పక్షపాతి అయిన జహంగీర్ ను గెలిపిస్తే కార్మికుల హక్కులను కాపాడే విధంగా కార్మికులకు రక్షణగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటారని, కార్మికుల హక్కుల కోసం పార్లమెంటులో పోరాటం చేస్తాడని, కార్మికులకు రక్షణగా ఉంటాడని, న్యాయం చేస్తాడని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతమి ఎక్సెస్ప్లోజివ్ కంపెనీ కార్మికులు, యూనియన్ ప్రధాన కార్యదర్శి దూల శ్రీధర్, నంద ఐలయ్య, ఎండి రహీం, కృష్ణ, శ్రీనివాస్, వీరమల్లు, రాజు, వీరయ్య తదితరులు ఉన్నారు.

# కమ్యూనికేషన్స్ స్కిల్స్ తో సాఫ్ట్ వేర్ రంగంలో రాణించ వచ్చును

మిట్స్ లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్



చిలుకూరు : ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి): విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటే సాఫ్ట్ వేర్ రంగంలో రాణించవచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం చిలుకూరు మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఎంపికైన కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులకు ఏర్పాటుచేసిన అభినందన సభలో మాట్లాడారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి కనబరచాలని అన్నారు. ఏ విషయమైనా సంపూర్ణంగా తెలుసుకొని అవగాహన చేసుకోవాలని అన్నారు. కళాశాల విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విద్యుత్ లైన్ మెన్ మృతి

## డైమండ్ నేత్ర నిధికి కళ్ళు దానం

మిర్యాలగూడ, ఏప్రిల్ 12, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ విద్యుత్ శాఖ వన్ టౌన్ సెక్షన్లో ఈదులగూడెం లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్ మెన్ కాతోజు సోమచారి (56) గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. సోమాచారి 1104 యూనియన్ డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా నాయకత్వం వహిస్తున్నారు.గురువారం మధ్య రాత్రి గుండెపోటు రాగానే కుటుంబ సభ్యులు మిర్యాలగూడ హాస్పిటల్ కు తీసుకొని వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో తుది శ్వాస విడిచారు.మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ఆయన మరణం వార్త తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది, యూనియన్ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి పరంగా విధులు నిర్వహిస్తూ, కార్మికుల పక్షాన ఎనలేని సేవలు చేస్తుండేవారు, కార్మిక నాయకుడిగా ధైర్యంగా పోరాటం చేస్తూ వారి యూనియన్ కార్మికులకు న్యాయం చేసేవారు అని అన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేల :- గుండెపోటుతో మృతి చెందిన సోమాచారి పార్థివ దేహాన్ని మాజీ ఎమ్మెల్యేలు నలమోతు భాస్కరరావు,తిప్పన విజయసింహారెడ్డి సందర్శించి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సోమాచారి కళ్ళను మిర్యాలగూడ డైమండ్ నేత్రనిది కి కుటుంబ సభ్యులు దానం చేశారు.ఇంతటి విషాదంలో కూడా కళ్ళు నేత్ర నిధికి అప్పగించడంపై కుటుంబ సభ్యుల ఔదార్యానికి పలువురు హర్షం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో విద్యుత్ ఉద్యోగులు మిర్యాలగూడ టౌన్ సబ్ డివిజన్ ఎడిఈ లు. కోడి రెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి, ఎఈలు వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, బాలు, అమర్ సింగ్, తోట వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.





## తీగుళ్ల శ్రీనివాస శర్మను సత్కరిస్తున్న రామకృష్ణ, సంతోషుల

రాజాపేట, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) : రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయాన్ని శ్రీ లక్ష్మీ గణపతి ఉపసకులు తీగుళ్ల శ్రీనివాస శర్మ సందర్శించారు. ఆలయంలోని సకల దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, సేవా కమిటీ సభ్యులు పెద్ది సంతోష్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, ఆలయ ట్రస్ట్ సభ్యులు ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు.


## మృతుని కుంబానికి 50కిలోల బియ్యం సహాయం: రాంజీచౌహాన్



రాజాపేట, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) : ఇటీవల కాలంలో మలోతు లాలు నాయక్ అనారోగ్యం తొ మరణించగా ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ తన వంతు సాయం గా 50కేజీ ల బియ్యం జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడవత్ రాంజీ నాయక్ చౌహాన్ అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద మనషి లాచ్చ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మాన్య నాయక్. ఎన్. ఎస్. యు. ఐ జిల్ల కార్యదర్శి రవీందర్ చౌహాన్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, మండల నాయకులు జిల్య నాయక్, దేవదాసు నాయక్, పత్తి నాయక్, గ్రామా యూత్ నవీన్ నాయక్ పాల్గోన్నారు.

## ఆలయ అభివృద్ధికి 50 వేల 16 రూపాయల విరాళం

నార్కట్ పల్లి ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో కొండపై వెలసిన స్వయంభు శ్రీ శ్రీ ముద్ద శంభు లింగే శ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న పరమేశ్వరుని దర్శిం చుకోవడానికి రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్నది. కోరిన కోరికలను తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. శు క్రవారం స్వామివారిని దర్శించుకోవడానికి హైదరాబాద్కు చెందిన దైద కిషోర్, మాధవి దంపతులు దేవాలయ అభివృద్ధి కోసం తమవంతుగా 50 వేల 16 రూపాయలు విరా ళంగా అందజేశారు.



# కండ్ల ముందే నీళ్ళు పోతున్న ఇవ్వలేని రండలు కాంగ్రెస్ వాళ్లు

**రేవంత్ లాగానే ఉత్తం కూడా ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నాడు**

**కాంగ్రెస్ హయాం లో ప్రజలు కష్టాలు మరింత పెరిగాయి**

**ఇది రండల ప్రభుత్వం..... మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి**



కోదాడ టౌన్ ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి): కండ్ల ముందే నీళ్లు పోతున్నా ఇవ్వలేని రండలు కాంగ్రెస్ వాళు ‌‌ అని మాజీమంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే లను మంత్రులను ఎద్దేవాచేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలో నల్గొండ పార్లమెంట్ బీఆర్. ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తో కలిసి ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు, వైస్సార్ హయాంలోనూ జల దోపిడీ జరుగుతున్న నోరు మూసుకున్న రండలు మీరే అన్నారు. ఆరోగ్యం బాగాలేకున్నా రైతుల కోసం తిరుగుతున్న పోరాటయోధుడు కెసిఆర్ అని కితాబిచ్చారు.జేబులో కతెర పెట్టుకునే వాడు జేబు దొంగే అనిమంది లాగులు ఊడగొట్టి ఏమి చూస్తావని సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించారు.సీఎం అయింది దీని కోసమేనాఅ నిధ్వజమెత్తారు. కసులు పెడితే ఏమవుతుందని కేసులకు భయపడే పార్టీ బీఆర్ ఎస్ కాదన్నారు.పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదని ఇద్దరు సీఎం లను మడత పెట్టి కొట్టిన ఘనత కెసిఆర్ ది అన్నారు.తమ హయాంలో 24 గంటలు కోత లేకుండా నాణ్యమైన విద్యుత్ ను ఇచ్చామని కానీ నేదిజనరేటర్ కొనడానికి రైతులు బారులు తీరాల్సి వస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మార్పు ఉన్నవి వుండబీకడమా అని ధ్వజమెత్తారు.మేము అధికారంలో ఉండగాఎవరి కోసం ఏ స్కీమ్ పెడదాం అని ఆలోచించాం, కానీ వీళ్ళు పొద్దున్న లేస్తే అన్నీ దొంగ మాటలే అన్నారు.రేవంత్ లాగానే ఉత్తమ్ కూడా ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్60 ఎండ్ల దుర్మార్గం పాలన చేస్తే ఫ్లోరోసిస్ అవతరించిందని కేసీఆర్ సీఎం అయి నల్గొండ లో ఫ్లోరైడ్నుపారదోలారన్నారు.ఆనాడు నల్లగొండ లో





## పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

దేవరకొండ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: దేవరకొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలా నిర్వహించుటకు నేడు ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహనీయుల ఉత్సవాలా పై సమీక్షా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆరోజు దేవరకొండ నియోజకవర్గ స్థాయిలో పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వాస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఏప్రిల్ 14 న దేవరకొండ పట్టణం ఉదయం 9:30 గంటలకు, కొండ మల్లేపల్లి మండల కేంద్రం లో ఉదయం 11 గంటలకు పూలే, అంబేద్కర్ జయంతి ల ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని ఓసి, బీసీ, ఏస్సి, యస్టి, మైనార్టీ, ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు అన్ని గ్రామాల ప్రజలు పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరినారు. ఈ కార్యక్రమం లో బహుజన వాది డాక్టర్ యేకుల రాజారావు, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్ది మడుగు బిక్షపతి, ఉపాధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు చిట్యాల గోపాల్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమోలి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్ర ఆంజనేయులు, విద్యార్థి సంఘ జిల్లా నాయకులు నూనె సురేష్, ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఆల్ ఇండియా సమతాల సైనిక్ దళ్ కొండ మల్లేపల్లి అధ్యక్షులు కూర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునగాల మండల కేంద్రంలో రైతు సంఘం జెండా ఎగురవేసిన జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని 1936 ఏప్రిల్ 11న వలస పాలనకు భూస్వామ్య పీడనకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతుల పోరాటం సంఘటిత పరిచే క్రమంలో ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిరికొండ యాదగిరి ,పాల బిందెల చిరంజీవి, సిరికొండ సురేష్, సిరికొండ వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య ,తురక గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## అశ్రునయనాలతో గోమాత అంత్యక్రియలు

గరిడేపల్లి ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామములోని శివాలయంలో గ్రామం సుభిక్షంగా ఉండాలని కళ్యాణం చేసి ఊరి మీద వదిలిన గోమాత శు క్రవారం ప్రమాదశాత్తు బ్రిడ్జి మీద నుంచి అలుగులో పడి చనిపోయింది. తమ గ్రామం అంతా కలియతిరుగుతూ ఉండేదని, ఎవరినీ ఏమనేది కాదని మేమంతా పూజలు కూడా చేశామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకాలం తమ గ్రామంలో ఉంటూ పూజలు అందుకున్న గోవును గ్రామస్తులంద రూ కలిసి తమ అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల సమస్యలు మోడీనే పరిష్కరిస్తారు

**భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి) : చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి మోడీనే పరిష్కరిస్తారని భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బూర నర్సయ్య గౌడ్ చేపట్టిన చేనేత కార్మికుల భరోసా యాత్ర శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను గత బి ఆర్ ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల కోసం అమలు చేసిన పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు మూలన పడేశాయన్నారు. మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత కార్మికులకు పూర్తిస్థాయిలో అన్ని పథకాలను అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి వీరారెడ్డి, వంగరి రఘు, సురపల్లి జనార్దన్, చెరుపల్లి లక్ష్మయ్య, విడం వెంకటేశం, చిలుకూరి శ్రీను, సూరపల్లి జవహర్ ,నరసింహ, సోలాపురం నారాయణ, సింగం బిక్షపతి, సింగం భాస్కర్, పగిడిమర్రి విష్ణు, సంగిశెట్టి నరేష్, గంజి ఉమాకాంత్ ,గుర్రం సత్యనారాయణ, వి రవీందర్, గంజి వెంకటేశం, విడం సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## మునగాల మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకస్మిక పర్యటన చేసి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రైస్ మిల్లును తనిఖీ చేసి, సదరు యజమానితో మాట్లాడుతూ సీఎంఆర్బిఎం ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తదనంతరం బరాకతి గూడెం లోని జడ్పీ హైస్కూల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నిర్మాణంలో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, మునగాల మండల తాసిల్దార్ వి. ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడిగా మంగ కృష్ణ

రాజాపేట, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): బిసి ఉద్యమాన్ని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయడం కోసం బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మంగ కృష్ణ ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో ఆయన కు అందజేసారు . ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డ బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగ కృష్ణ మాట్లాడుతూ నీట్ పరీక్ష %ాదీజ% లు 10.43 అప్లికేషన్లు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలరు. %జుబొా% 1.8 లక్షల అప్లికేషన్లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 50-55 శాతం ఉన్న %ాదీజ% లకు 27 శాతం , కనీసం 10బి12 శాతం ఉన్న %ాజ% వర్గాలకు 10శాతం రిజిస్ట్రేషన్ అమలు చేస్తున్న %చీణూా% ప్రభుత్వం సామాజిక న్యాయం ఎక్కడ ఉన్నదని అవేదన వ్యక్తం చేశారు. %ాదీజ% లు వారి జనాభా కంటే తక్కువ రిజర్వేషన్లు ఎందుకు పొందుతున్నారు. కారణం %చీణూా% ప్రభుత్వం తీసుకువచ్చిన %జుబొా% లు రిజర్వేషన్లు అని విమర్శించినారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో %దీజిూ% కి %ాదీజ% లు ఒక్కరు కూడా ఓటు వేయాలన్నారు. బీసీల సమగ్ర అభివృద్ధి కోసం గత రెండు దశాబ్దాలుగా నిర్విరామం గా పోరాటం చేస్తున్న బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు. అదేవిధంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమస్త రంగాల్లో సమానమైన వాటా దక్కాలని జరిగే సామాజిక న్యాయ పోరాటానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



## మిషన్ భగీరథ మెయిన్ పంపింగ్ వద్ద పైపు రిపేరు ఉన్నందున నీరు నిలుపుదల



మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): మిషన్ భగీరథ వాటర్ సప్లై లో భాగంగా మెయిన్ పంపింగ్ వాటర్ పైపు గరిడేపల్లి మండల కేంద్రంలో లీకేజీ ఉండి రిపేరు ఉన్నందున శనివారం రాత్రి నుండి సోమవారం రాత్రి వరకు అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని నిలుపుదల చేస్తున్నట్టు మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ మూడు రోజులు ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, గ్రామాలలో కనీస వసతులకు కావాల్సిన నీటిని గ్రామపంచాయతీ వారు వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సప్లై చేస్తారని ఆయన తెలిపారు.

## మండలంలోని పలు గ్రామాలలో రేపు విద్యుత్ అంతరాయం

**ఏ ఈ నరసింహ నాయక్**

పాలక వీడు, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి ): పాలక వీడు మండలంలోని పాలకీడు, జానపాడు, అ లంగాపురం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు నిలిపివేయనున్నట్లు ఏఈ బాణావతి నరసింహ నాయక్ ప్రకటన లో తెలిపారు. నాగిరెడ్డి గూడెం, ఎల్లాపురం, హనుమయ్య గూడెం, పాడియా తండా,బెట్టే గూడెం, బుడ్డ తండా,అలంగా పురం, గుండ్లపాడు, దేవుళ్ళ తండా, గుండెబోయిన గూడెం, జాన్ పహాడ్,కల్మట్ తండా, చెరువు తండా, కోమటికుంట, కొత్త తండా గ్రామాలకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ ఫీడర్ లైన్ లకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించినట్లు ఆయన తెలిపారు ప్రజలు అంతరాయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల సమావేశం



అనంతగిరి ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి): మండల సమాఖ్య నందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులకు, వీవో వోబి సభ్యులకు అవగాహన శిక్షణ కార్యక్రమము నిర్వహించినట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రావు పాల్గొని పలు అంశాలపై సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి, సి సి లు, వివో వోబి లు వివో ఏ ఎస్ లు సమావేశంలో పాల్గొన్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుండా బిక్షపతి సతీమణి మృతి

**వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**



పాలక వీడు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం హనుమయ్య గూడెం లో రిటైర్డ్ ఉపాధ్యాయులు గుండా బిక్షపతి సతీమణి ప్రమీల శుక్రవారం రోజున పరమపదించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి వచ్చి బిక్షపతి ని కలిసి ఓదార్చి తన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. వారితో పాటు మండల విద్యాధికారి శత్రు నాయక్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ధన మూర్తి, నరసింహారావు, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస చారి, నేరేడుచర్ల మండల ప్రధాన కార్యదర్శి అక్కయ్య బాబు, ఉపేందర్, రామానుజన్, నవీన్ కుమార్, ఎల్వి శేఖర్, శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు సీతారాములు, కృష్ణారావు, సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్



అనంతగిరి ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి): అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసుకొని సీజ్ చేసిన ఘటన మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం... గోండ్రియాల సరిహద్దులో ఉన్న పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని అన్నారు. విశ్వాసనీయ సమాచారుల వివరాల మేరకు పాలేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. టీఎస్-29కె-3199/3198, ఎపీ-24ఎం-1572/1573, టీఎస్-29కె-3704,టీఎస్-29టీఎ-2019 ట్రాక్టర్ల లను పట్టుబడి చేసి అట్టి ట్రాక్టర్ల డ్రైవర్లైన కొండబాల అజయ్ రాజ్,నెల్లూరి నరేష్ ,నెల్లూరి బాలకోటయ్య,నెల్లూరు గోపి లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## నేడు కరెంటు నిలిపివేత

మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం సబ్స్టేషన్ పరిధిలోని గణపవరం తిమ్మారెడ్డి గూడెం కొక్కిరేణి గ్రామాలలో శనివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు 33 కెవి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్లు నరికివేత కొరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్టు ఈ మూడు గ్రామాల ప్రజలు సహకరించాలని ఏ ఈ వికాస్ కోరారు.